బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

తెలుగు పాఠ్యాంశాలపై అసంతృప్తి

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని జాం గూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో ని అరకు ఎమ్మెల్యే రేగం. మ త్స లింగం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్లాస్ రూమ్‌లో గల విద్యార్థులతో వారి విద్యా నైపుణ్యంపై అడిగి తెలుసుకున్నారు. అయితే ఆరు ఏడు తరగతి విద్యార్థినిలు తెలుగు కూడా కనీసం స్పష్టంగా చదవకపోవడంపై ఎమ్మెల్యే పాఠశాల నిర్వాహకులపై ఆ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుత సీజన్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, పాఠశాల నిర్వాహకులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే చెప్పారు. పాఠశాల పరిసరాల ప్రాంతాన్ని పరిశు భ్రంగా ఉంచాలని, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అటెండెన్స్ ని రోజువారిగా తప్పనిసరిగా రిజిస్టర్ ను మెంటెనెన్స్ చేయాలని ఎమ్మెల్యే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి జానకమ్మ, అరుకు అసెంబ్లీ వైసీపీ నాయకులు కే అశోక్, నరేష్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద ప్రదేశాలను ఐటీడీఏ పీవో పరిశీలన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటీడీఏ పిఓ కావూరు చైతన్య శుక్రవారం మండలంలో పర్యటించారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి ప్రవహించిన మండలంలోని అన్నవరం వాగును పరిశీలించి వాగు వంతెన క్రింద మట్టి జారీ పోయి ఏర్పడిన గుంతలను ఆయన పరిశీలించి వెంటనే రిపేరు పనులు చేపట్టవలసినదిగా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం పోచవరం గ్రామం దగ్గరలో కొండగుట్ట నుండి జారిపడిన రాళ్ళను మట్టిని ప్రొక్లైన్లతో తొలగించుచున్న పనిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మౌలానా పాజిల్, వీఆర్వోలు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులు సమీక్ష

విశాలాంధ్ర-జీకే వీధి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఉమామహేశ్వరరావు హౌసింగ్ ఏఈ సూరిబాబు, ఏపీఓ అప్పలరాజు సమక్షంలో ఉపాధిహామీ పథకం సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం హౌసింగ్ లబ్ధిదారులకి 90 రోజుల పనిదినాలు జనరేట్ చేయమని ఫీల్డ్ అసిస్టెంట్‌కి సూచించారు. జాబితాలు ఇచ్చి బేస్మెంట్ పునాది 50 రోజులు రూఫ్ లెవెల్‌కి 40 రోజులు మస్టర్ వెయ్యమని చెప్పడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కి ఐహెచ్‌హెచ్‌ఎల్‌ఎస్ బాత్రూమ్స్ మంజూరు జాబితా ఇచ్చి ఆ పేర్లు ఆన్లైన్ చేసి ఎవరైనా బాత్రూం కట్టుకుంటే బిల్స్ పెట్టడం జరుగుతుందని లేనిచో ఆ లిస్టులో ఉన్న లబ్ధిదారులకి బాత్రూంలు కట్టుకోమని తెలియపరచాలన్నారు. హౌసింగ్ లబ్ధిదారులు అందరూ కూడా ఉపాధిహామీ పథకం ద్వారా ఐహెచ్‌హెచ్‌ఎల్‌ఎస్ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కె.గిరీష్ పి.చిట్టిపడాల్, కంప్యూటర్ ఆపరేటర్ అర్జున్ సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ఏకలవ్య-గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు
సీపీఐ మండల సహాయ కార్యదర్శి అమర్ వినతి

విశాలాంధ్ర-పాడేరు : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా పాడేరు లో గిరిజన భవన్‌లో ఎస్టి యూనియన్ అద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈసందర్భంగా గిరిజన స్థానిక సమస్యలపై వినతులు తీసుకుంటున్న సందర్భంలో సీపీఐ పాడేరు మండల సహాయ కార్యదర్శి అమర్ పాల్గొని జాటోత్ హుస్సేన్‌కు ఏకలవ్య , గురుకుల పాఠశాలు, కళాశాల నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతి పత్రం అందజేయడం జరిగింది. సందర్భంగా అమర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో 28 ఏకలవ్య పాఠశాలలు ద్వారా గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యని అందించాలని దృఢమైన సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, గిరిజన విద్యార్థులలో మెరిట్ ప్రాధాన్యతతో ఈ పాఠశాల నందు విద్యార్థుల నియామకాలు జరిగాయని అయితే రాష్ట్ర వ్యాపితంగా 28 ఏకలవ్య పాఠశాల భవనాలు పూర్తి కాకపోవడంతో గురుకులాల పాఠశాలనందు విద్యార్థులకు విద్యాబోధన, వసతి ఏర్పాట్లను గురుకులాలు, ఏకలవ్య లను పెట్టడం జరిగిందని అన్నారు. గురుకుల పాఠశాలలో కూడా విద్యార్థులకు సరిపడ తరగతి గదులు, వసతి గదులు లేకపోవడంతో గురుకుల పాఠశాలలో విద్యార్థులే తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురికావడం జరుగుతుందన్నారు. అటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఏకలవ్య, గురుకులాల పాఠశాల నందు బోధన, వసతి ఏర్పాట్లు తాత్కాలికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలనందు తరగతి గదులలో, వసతి గదులలో విద్యార్థులని ఉంచడంవలన గదులు సరిపోకపోవడం, నీటి సమస్య ఏర్పడటం మరీ ముఖ్యంగా ఆరోగ్య పరమైనటువంటి సమస్యలు ఏర్పడడం జరుగుతున్నవని, బోధనా సిబ్బంది కూడా విద్యార్థులకు సరిపడా లేకపోవడంతో గిరిజనులు విద్యకు దూరం కావడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఒకటి రెండు ఏకలవ్య పాఠశాలలు మాత్రమే భవనాలుపూర్తయ్యాయి. పెదబయలు మండలం లో ఉన్న ఏకలవ్య పాఠశాల భవనం పూర్తి అయినప్పటికి ఇంకా ఆపాఠశాలకి విద్యార్థులను తరలించకపోవటం వలన గురుకుల పాఠశాల, పాఠశాలలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున రాష్ట్రం 28 ఏకలవ్య పాఠశాల భవనాలను త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.మరి ముఖ్యంగా గిరిజన విద్యార్థులకు ఇంగ్లీష్, హిందీ భాష లనందు అవగాహన లేకపోవడం ఈ భాషల నందు గిరిజన విద్యార్థులకు పట్టు లేకపోవడం అనేది ప్రధాన సమస్యగా ఉన్నది. తెలుగు కూడా పూర్తి స్థాయిలో చదవలేని పరిస్థితిలో గిరిజన విద్యార్థులు ఉన్నారు. ఈతరుణంలో ఏకలవ్య పాఠశాలలో భోధన ఉపాధ్యాయులు నలుగురు మాత్రమే తెలుగు వారిని నియమించడం మిగిలినవారిని ఉత్తరాది రాష్ట్రాల భోదకులని నియంచటం వలన బాషా సమస్యలు ఏర్పడి విద్యార్థులు అటు అధ్యాపకులు బాషపరమైన ఇబ్బందులకు గురికావడం జరుగు తుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాల అధ్యాపకుల బోధనను విద్యార్థులు అర్థం చేసుకోలేపోవటం జరుగు తుందన్నారు. గిరిజన విద్యార్థులకు మైదాన ప్రాంతాల ఉపాధ్యాయు లను బోధించటం వలన ఇక్కడ సాంప్రదాయాలు, ఆచారాలపై గిరిజన తెగల వివిధ స్థానిక భాషలు పై గిరిజనేతర ఉపాధ్యాయులకు అవగాహన లేకపోవటం వలన గతంలో గిరిజన విద్యార్థులు విద్యకు పెద్దఎత్తున దూరం అవుతున్నా రని జీవో నెంబర్3ని తీసుకొచ్చి స్థానిక గిరిజన ఉపాధ్యాయులను నియమించి గిరిజన విద్యార్థులకు విద్యను అందించటం విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టడం

జరిగిందన్నారు. జీవో నెంబర్3ను రద్దు చేయటం కూడా గిరిజన విద్యార్థులకు ప్రజలకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ తరుణంలోనే ఏకలవ్య పాఠశాలలో ఉత్తరాది రాష్ట్రాల ఉపాధ్యాయులను నియంచటంవలన గిరిజన విద్యార్థులు బాషపరమైన సమస్యలు వలన చెప్పేది అర్థంకాకపోవటం వలన విద్యకు దూరమయ్యే పెద్ద ప్రమాదం ఉన్నదన్నారు. కావున తెలుగు రాష్ట్రల బాషల పై పూర్తి అవగాహన ఉన్న ఉపాధ్యాయులనే అన్ని సబ్జెక్టులలో బోధించే ఉపాధ్యాయులను, అధ్యాపకులను నియమించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యున్ని కోరడం జరిగిందన్నారు. ముఖ్యంగా అల్లూరి జిల్లాలో ఏకలవ్య పాఠశాల తెలుగు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నామని తెలిపారు. అలానే గురుకుల పాఠశాలలో కూడా వసతి, బోధన తరగతులు గదులను పెంచాలని, సరిపడా ఉపాధ్యాయులను నియమించక పోవటం వలన విద్యార్థులు మెరుగైన విద్యను అందుకోలేకపోతున్నా రని, ఈ పైన తెలిపిన అంశాలపై చర్చించి గురుకులం పాఠశాల, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు వినతిపత్రాన్ని అందజేసి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంతల కృష్ణ, నాయకులు శివశంకర్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని వర్షాలు... ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో గత మూడు రోజుల నుంచి ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పెదగెడ్డలు, వాగులు ఉప్పొంగి ప్రవేశిస్తుండడంతో రవాణా సౌకర్యానికి మారుమూల ప్రాంత గ్రామాలకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి మండలంలోని గత్తర జిల్లేడ సమీపంలోని కొర్రాయి వంతెన పైకి గెడ్డ పొంగి ప్రవహించడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నూతనంగా నిర్మిస్తున్న ఆ వంతెన కూడా అసంపూర్తిగా ఉండడంతో వాహనాలు వంతెన దాటలేక ఇరుప్రక్కల నిలిచిపోయాయి. కూరగాయలు, అటవీ ఉత్పత్తులు సాగుచేసిన గిరిజనులు శుక్రవారం జరిగిన అరకు వారపు సంతకు తరలించి విక్రయించడానికి కోర్రాయి ,కొల్లాపూట్ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అరకు వారపు సంతలో రోడ్డుపైన వరద నీరు నిల్వ ఉండిపోవడంతో సంతకొచ్చిన వారు పలు ఇబందులు పడ్డారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం గెడ్డ ఉప్పొంగి ప్రవహిస్తుంది.

అత్యాచారం కేసుపై ఎస్పీ విచారణ

విశాలాంధ్ర-ఎటపాక: ఇటీవల మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన ఎటపాక మండలం గౌరీదేవిపేటలో చోటుచేసుకుంది.

ఆ ఘటనపై శుక్రవారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సందర్శించి బాదితులు, గ్రామస్తులతో మాట్లాడి వివరాలు రాబట్టి కేసు దర్యాప్తు చేపట్టారు.

గిరిజనుల హక్కుల సాధనకై పోరాడుతా

- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మోడీదే
- నేను గిరిజనుడే జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు 100శాతం కృషి
- యువత మత్తులో మునిగి జీవితాలను నాశనం చేసుకోవద్దు
- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతూ హుస్సేన్

విశాలాంధ్ర-పాడేరు : గిరిజనుల హక్కుల సాధనకై పోరాడుతానని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతూ హుస్సేన్ అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా అల్లూరి జిల్లా వివిధ సంఘాల నాయకులతో గిరిజన భావన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గిరిజనుడినే జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు 100శాతం కృషి చేస్తానని,గిరిజన ప్రాంతాల్లో చెట్టు పుట్ట నీరు గాలి అన్ని గిరిజనులకే సొంతమనన్నారు. గిరిజన యువత మత్తులో మునిగి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.మారుమూల గ్రామంలో ఉన్న ఆదివాసీ తెగకు చెందినగిరిజన మహిళ ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వం,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకేదక్కుతుందన్నారు. మోడీ గిరిజనులకు ఎంతో మేలు చేశారన్నారు. గిరిజనుల ప్రతి సమస్య నా దృష్టికి తీసుకొని వస్తే దాన్ని 15 రోజుల్లో పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని, ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు సమస్యలు కుప్పలు తిప్పలుగా ఉన్నాయని ఈ సమస్యలన్నీ నేను మళ్లీ నెల 15 రోజుల తర్వాత వచ్చి రెండు రోజులు ఈ ప్రాంతాన్ని పర్యటన చేసి ప్రతి సమస్య పరిష్కారమాయే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన నాయకులు జాతీయ ఎస్టీ కమిషన్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ముందుగా గిరిజనుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీమోదకొండమ్మ తల్లిని దర్శించుకుని పీఎంఆర్సిలో అధికారులతో సమావేశమై అక్కడినుండి వివిధ గిరిజన సంఘాల నాయకులతో గిరిజన భవన్ లో సమావేశం అయ్యారు అక్కడి నుండి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బిజెపి నాయకులు ఉమామహేశ్వరరావు కూడా కృష్ణారావు, పాంగి రాజారావు చల్ల రామకృష్ణ, బాబురావు నాయుడు, సురేష్ కుమార్, వెంకట రమణ, శేషగిరి, వరలక్ష్మి, ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-సీతానగరం : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ బలగ రవణమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ఈశ్వరరావు తెలిపారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరుగుతుందన్నారు. సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంఎల్ఏ విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో తన ఇంటివద్ద నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు వస్తూ తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. రోడ్లు కావాలని, లో వోల్టేజీ సమస్య ఉందని, తాగునీటి సమస్య పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని, ఇళ్లను మంజూరు చేయాలని, ఇళ్లబిల్లులు అందజేయాలని, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని, పెన్షన్ల మంజూరు చేయాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యే వినతి పత్రాలు అందజేస్తున్నారు. తనకు అందజేసే వినతిపత్రాన్ని క్షుణ్ణంగా చదివి, సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కృషి చేస్తానన్నారు.

జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతవరకు శ్రీసత్యసాయి జిల్లాలో ఎస్పీగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై రాగా,ఇంతవరకు ఇక్కడ ఎస్పీగా పనిచేసిన విక్రాంత్ పాటిల్ కాకినాడ జిల్లా ఎస్పీగా వెళ్ళారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత మూడవఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మాధవరెడ్డికు జిల్లా పోలీస్ కార్యాలయంలో

పూర్ణకుంభముతో, వేదమంత్రాలతో, మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించి కార్యాలయంలోకి అడుగుపెట్టి బాధ్యతలను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు రెండోసారి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ద్వారకా తిరుమలరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి అందరి సహకారంతో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో గిరిశిఖర ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు నివారణ, అక్రమ మద్యం నివారణ, నాటుసారా నివారణ, గంజాయి రవాణావంటి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. జిల్లాలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసే సమస్యలను తెలుసుకొని చట్టపరంగా పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మీడియా సహకారం, సూచనలు పరిగణలోకి తీసుకుంటానని తెలియజేసి మీడియాతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్,పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ సునీల్ షరోన్,పాలకొండ డిఎస్పీ కృష్ణారావు, దిశ డిఎస్పీ హర్షిత, డిసిఆర్బీ సీఐ ప్రసాద్, ఎస్బి సిఐ లక్ష్మణరావు, పార్వతీపురం పట్టణ, గ్రామీణసిఐలు కృష్ణారావు, రవికుమార్‌తో పాటు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు జిల్లా ఎస్పీకు బొకేలు పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, వివిధ బ్రాంచ్‌ల పరిధిలో పోలీస్ సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తారు.

ఏజెన్సీలో పర్యటించిన కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలంలో శుక్రవారం పార్వతీపురం కలెక్టర్ శ్యాంప్రసాద్, ఐటిడిఏ పిఓ విష్ణుచరణ్ పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా ఏజెన్సీ లో పర్యటించారు. ఏజెన్సీలో చినగీసాడ గ్రామ పంచాయతీలో గల నోంద్రుకోన గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, గిరిజన గ్రామాల్లో విద్యా ఆరోగ్యం, గిరిజనుల జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రామారావు, ఎంపీడీవో రమేష్ బాబు, నాగేశ్వరరావు అన్ని శాఖల వారు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి : ఎమ్మెల్యే జయకృష్ణ

విశాలాంధ్ర-పాలకొండ : అన్నా క్యాంటీన్ ఆగస్టు 15న ప్రారంభోత్సవం అవుతుందని అందుకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశించారు శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్ లో గల అన్నా క్యాంటీన్ నిర్వహణ భవనాన్ని పరిశీలన చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తుందని తెలిపారు. ఆయనతోపాటు కమిషనర్ సర్వేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీపై కందిపప్పు బియ్యం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట : కూటమి ప్రభుత్వం పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా రాయితీపై కందిపప్పు బియ్యం చౌక ధర డిపోల ద్వారా సరఫరా చేస్తుందని సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో కందిపప్పు బియ్యము చౌక ధర డిపోలను శుక్రవారం మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిత్యవసర సరుకులు దరలను పెంచుతూ సామాన్య మానవునికి నిత్యవసర సరుకులు అందని ద్రాక్షగా మారాయి అని దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో పటు నిత్యవసర సరుకులు అందించాలని సదుద్దేశంతో రాయితీపై కందిపప్పు బియ్యంను సరఫరా చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు సర్పంచ్ సంతోషి ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు ఉపసర్పంచ్ పల్లాడ వెంకటరమణ తో పాటు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెన్నింటి ఈశ్వరరావు నాయకులు నరసింగరావు' బాబా పాంచాలి సర్పంచ్ యుగంధర్ మిర్తి వలస సర్పంచ్ సత్యవతి కనకారావు దండి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

విశాలాంధ్ర-పాలకొండ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి ప్రజలు కూడా వ్యక్తిగత శుభ్రత పాటించాలని పాలకొండ మండలం వెలగాడ గ్రామంలో పారిశుధ్య వారోత్సవ కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు గ్రామ సచివాలయ అధికారి బి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని వీధులను పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత అనే అంశాలపై అవగాహన కల్పిస్తూ వీధులలో నినాదాలు చేస్తూ ర్యాలీగా కొనసాగారు ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు చేస్తుందని వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గౌరీ.బుల్లిబాబు.సి ఎఫ్ లక్ష్మి సి ఓ రమణమ్మ ఎం సి హెచ్ పి విజయ గ్రామస్తులు ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో హింస రాజ్యమేలుతుంది : జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను

విశాలాంధ్ర-సాలూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో హింస రాజ్యమేలడంతో రాష్ట్రం రావణకాష్ట అవుతుందని జెడ్పీ చైర్మన్ మజ్జి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాలూరులో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర నివాసంలో రాజన్నదొరతో కలసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక వైకాపా నాయకుల ఆస్తులు ధ్వంసం చేయడం, మహిళలపై అత్యాచారాలు,పసికందులపై అఘాయిత్యాలతో పాటు వైకాపా కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయన్నారు.ప్రత్యర్థి పార్టీల ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రభుత్వాలు మారినంత మాత్రాన చట్టాలు,ప్రజాస్వామ్య విలువలు మారవన్నారు. 40 శాతం ఓట్లతో వైకాపా ప్రజలలో బలంగా ఉందన్నారు. అటువంటి పార్టీ నాయకుల గొంతు నొక్కేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఉచిత ఇసుక అన్నది ఉత్తుత్తి హామీ అన్నారు.వైకాపా ప్రభుత్వ హయాంలో కన్నా ప్రస్తుతం ట్రాక్టరు ఇసుక రేటు అధికమన్నారు. గిరిజన యూనివర్శిటీ గిరిజన ప్రాంతంలో కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుగుణంగా విశాఖపట్నం దగ్గరలో మైదానప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు తెదేపా ప్రభుత్వం 2014లో ప్రయత్నం చేయగా వైకాపా అధికారంలోకి వచ్చాక గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన గావించామన్నారు. మరల నేడు టిడిపి అధికారంలోకి రావడంతో గిరిజన యూనివర్శిటీని తరలిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయన్నారు. ఇటువంటి తరుణంలో యూనివర్సిటీ నిర్మాణ పనులు ఊపందుకుంటే అపోహలకు తావుండదని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లాడుతూ అధికారం కోల్పాయామని డీలా పడకుండా ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు.అధికార పార్టీ హామీలు అమలుచేయడానికి ఆర్నెళ్ల సమయం వేచి చూస్తున్నామన్నారు.పనితీరు చూశాక ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ప్రజలకు మంచి చేస్తారన్న నమ్మకం పవన్‌కళ్యాణ్‌పై ఉందన్నారు. రాష్ట్రంలో ప్రత్యర్థి పార్టీల పై దాడులు కొనసాగించకుండా శాంతి భద్రతలను అదుపుచేసి అరాచక పాలన కాకుండా పరిపాలన సజావుగా సాగేందుకు పవన్‌కళ్యాణ్ కంకణం కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సాలూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, సీనియర్ నాయకులు మావుడి రంగునాయుడు, డోల బాబ్జి, దండి శ్రీనివాసరావు, తట్టికాయల గౌరీశ్వరరావు, కౌన్సిలర్ గిరిరఘు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం :పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ వి మాధవ రెడ్డి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టరుకు పుష్పగుచ్చం అందజేసిన తరువాత కొద్దిసేపు వారిద్దరూ జిల్లా గూర్చి మాట్లాడారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు జిల్లాకు కొత్తగా రావడంతో వారిద్దరిపై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి వారు కొత్త కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

విద్యార్థుల ప్రతిభా సామర్థ్యం పెంచే భాధ్యత ఉపాధ్యాయులదే...

విశాలాంధ్ర-కురుపాం : విద్యార్థుల్లో ప్రతిభా సామర్థ్యాలు అభివృద్ధి పరిచే భాధ్యత ఉపాధ్యాయులుదే అని జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ సూచించారు. శుక్రవారం స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న సాల్ట్ శిక్షణ తరగతులను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఎటువంటి బోధనను అందిస్తున్నారు. అలా జరుగుతున్న బోధనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిస్పందనలు ఎలా ఉండాలో అనే విధానాన్ని పరిశీలించి తద్వారా వారి యాక్టివిటీస్ పొందుపరచడం కోసం గతంలో ఎంపికైన కొంతమంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారి ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు సామర్థ్యాలను గుర్తించడం జరిగిందని,ఇప్పుడు మిగిలిన ఉపాధ్యాయులకు కురుపాం మోడల్ స్కూల్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని అనంతరం ప్రతిభా సామర్థ్యాలు అభివృద్ధి పరిచే కృషి చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఎస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు పాల్గొన్నారు.

మన్యప్రాంత సమస్యల పరిష్కారానికి సహకరించండి

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంత సమస్యల పరిష్కారానికి సహకరించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జోటోత్ హుస్సేన్ నాయక్ ను జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపురి గంగులయ్య, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం బృందంతో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుణ్యప్రాంత సమస్యలను ఆయనకు వివరించి పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి వనబరింగి సాయి రామ్, జనసేన పార్టీ చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణ మూర్తి, జనసేన పార్టీ నాయకులు పి.లోవ రాజ్, పి.జయ రాజు, వనబరింగి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో ఘనంగా పారిశుధ్య పక్షోత్సవాల ర్యాలీ, అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో శుక్రవారం ఉదయం పారిశుధ్య పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని విధుల్లో ర్యాలీని మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామంలోని ప్రజలు, విద్యార్థులతో కలిపినిర్వహించారు. గ్రామాల్లో శానిటేషన్ సక్రమంగా ఉంచుకుంటే ఆరోగ్యం కాపాడుకోవడం జరుగుతుందని అధికారులు స్లోగన్ల ద్వారా తెలియజేశారు. కాలువల్లో చెత్తాచెదారాన్ని వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పెద్దఎత్తున స్లోగన్లు వినిపించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రజలకు శానిటేషన్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరరావు తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ, జడ్పిటిసి మామిడి బాబ్జి, సర్పంచ్ చింతాడ కృష్ణ, ఎంపీటీసీ సింహాచలం, ఏఓ ఎస్ అవినాష్, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణ,వెలుగు ఏపిఎం శ్రీరాములునాయుడు, ఉపాధి హామీ పథకం ఎపిఓ భాను, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, సీతానగరం వైద్యులు నిహారిక, సిహెచ్ఓ ఎన్వీ రమణ, పాఠశాల ఉపాధ్యాయులు పోల సత్యనారాయణ, శంకరరావు, శైలజ, కల్యాణి,గ్రామపంచాయతీ కార్యదర్శి పిల్లి మురళి, విఆర్ఓ కిరణ్, డిఎ కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ అశోక్, మిగిలిన సచివాలయం సిబ్బంది ప్రీతి, ఈశ్వరమ్మ, ఇందిరా, రమాదేవి, లక్ష్మణ, మన్మధ, అంగన్వాడి సిబ్బంది, వైద్యసిబ్బంది, సచివాలయసిబ్బంది మహిళా సంఘాల సభ్యులు,ఉపాధి హామీ పథకం వేతనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా గ్రామానికి వచ్చిన ఎంపీడీఓ, తహశీల్దార్, ఈఓపి ఆర్డీతదితర మండలఅధికారులకు సర్పంచ్ కృష్ణ, సెక్రటరీ మురళీలు బోకేలు అందజేసి స్వాగతం పలికారు. అన్నివీదుల్లో బ్లీచింగ్, తెల్ల సున్నం జల్లించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ (డ్వామా పిడి) అదేశాలు, సూచనలు మేరకు అన్ని గ్రామ పంచాయతీలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కొర్రాయి వంతెన వద్ద మరమ్మతు పనులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఇటీవల కురుస్తున్న వర్షాలతో మండలంలోని కొర్రాయి వంతెనపైన గేడ్డ నీరు పొంగి ప్రవహించడంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఆ పంచాయతీ సర్పంచ్ పి కొములు సందర్శించి పరిశీలించారు. వెంటనే స్థానికుల సహాయంతో వంతెన వద్ద గొట్టాలను అమర్చి వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గత మూడు ఏళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం వంతెన నిర్మాణ పనులను ప్రారంభించింది అన్నారు. కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలో మానేసి వేల్లిపోయారన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న వంతెనను పూర్తిగా నిర్మించాలని ఆయన కోరారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా మంగళ్ పాండే జయంతి

విశాలాంధ్ర-అరకులోయ: స్థానిక డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళ్ పాండే జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, అధ్యాపకులు మంగళ్ పాండే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం కృషిచేసిన యోధులలో మంగళ్ పాండే ఒకరు అన్నారు. చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి మాట్లాడుతూ భారత ప్రథమ స్వతంత్ర సమరానికి నాంది పలికిన స్వేచ్ఛావాది,పరిపాలన అధికారాన్ని ధిక్కరించి ఉరికంభం ఎక్కిన ధీరుడు అమరవీరుడు మంగళ్ పాండే అన్నారు.ఆర్ట్స్ విభాగ అధిపతి పి.నాగబాబు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సైనికుడు మంగళ్ పాండే అన్నారు.కార్యక్రమంలో కళాశాల వైస్.ప్రిన్సిపల్ డాక్టర్ కె.పుష్పరాజు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్.ఎం.ఎస్. గణేష్ ,పి.సుందరి రాణి,యం. అనిత కుమారి, ఎస్.రాజు, బి. లచ్చన్న, వి.కామేష్, ఎస్.అప్పారావు, కె.సునీల్, ఆర్ట్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో గ్రామపంచాయతీలో సర్పంచ్ బొంగు రాజేశ్వరమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు బొంగు భీమలింగేశ్వరరావు ఆధ్వర్యంలో మన్యం జిల్లా కలెక్టర్ ఎంశ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమం చెముడు గ్రామ పంచాయతీలోని నిర్వహించారు ఎంపీడీవో దేవకుమార్ ఈ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా మురుగు కాలువలు వాటర్ ట్యాంకులు రోడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని యాంటీ లావా ఆపరేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవకుమార్ మక్కువ తహసిల్దార్ ఆనంద్ కుమార్ ఏపీఎం సన్నీ బాబు ఏపీవో ఈశ్వరమ్మ పంచాయతీ సెక్రెటరీ ఆసాభి ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు సచివాలయ సిబ్బంది సర్పంచ్ బొంగు రాజేశ్వరమ్మ ఎంపీటీసీ చింతల గోపాలకృష్ణమూర్తి వైఎస్ఆర్సిపి నాయకులు బొంగు భీమలింగేశ్వరరావు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నవరం వాగు, లో లెవెల్ బిడ్జిని ఐటీడీఏ పీవో, సర్పంచ్ పరిశీలన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖపల్లి పంచాయతీలో గల అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్యలో గల లో లెవెల్ బ్రిడ్జిని ఐటీడీఏ పీవో కావూరి చైతన్య సర్పంచ్ పూనం సరోజినితో పాటు సిపిఎం నాయకుల బృందం శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలం తుఫాన్ కారణంగా గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగు పొంగి ప్రవహించడంతో అడవిలో నుండి కర్ర మొద్దులు వచ్చి బ్రిడ్జికి అడ్డుపడటంతో బ్రిడ్జి ప్రమాద స్థాయికి చేరిన విషయం తెలుసుకున్న వారు జేఈ డి ఏ లతో మాట్లాడి జెసిబి తెప్పించి బ్రిడ్జి కి అడ్డుపడిన కర్రమో ద్దులను తీయించి రహదారి సుగమం చేయించారు. ఈ కార్యక్రమంలో పూనం సత్యనారాయణ పంకు సత్తిబాబు పోలీస్ శాఖ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీ నూతన భవనం మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పెదబయలు : శిధిలావస్థకు చేరిన అంగనవాడి భవనానికి బదులుగా నూతన భవనం మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పెదబయలు మండల కేంద్రంలో గల అంగన్వాడి సెంటర్ 1లో చినుకు పడితే చిత్తడే అనే విధంగా తయారైందని చిన్న వర్షం పడిన భవనం మొత్తం కారిపోతుందని అటువంటి భవనాల్లో చిన్నపిల్లలకు అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రమాదం అని తెలిసిన సంబంధిత అధికారులు నూతన భవనం మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని చిన్నారుల తల్లిదండ్రులు అన్నారు. వర్షాకాలంలో భవనం మొత్తం కారిపోతుండడంతో పై నుండి పెచ్చులు ఊడి పడుతున్నాయని ఏ సమయంలో భవనం కూలిపోతుందో అని భయంభయంగా ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపిస్తున్నామని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోనే ఇటువంటి పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేయాలని నూతన భవనం కట్టే వరకు వేరొక భవనంలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుచేయాలని కోరారు. లేనిపక్షంలో పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించలేమని అన్నారు.

ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

అక్రమ వ్యాపారస్తులకు హెచ్చరిక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

విశాలాంధ్ర-ఎటపాక : రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి కష్టాల్లో ఉన్న భవన కార్మికులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకున్నారు. రాష్ట్రమంతా ఆనంద ఉత్సవాలు వెళ్ళు విరుస్తున్నాయని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎటపాక మండలం గుండాల గ్రామంలో ఇసుక ర్యాంపు వద్ద గల ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అధికారులు ఇసుక సరఫరా చేయాలి. గత ప్రభుత్వ అక్రమ వ్యాపారానికి అలవాటు పడిన వ్యాపారస్తులు అంతా అడ్డదారుల్లో అక్రమ ఇసుక వ్యాపారం చేయడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసిందని, అటువంటి ఆటలు ఈకూటమి ప్రభుత్వంలో సాగనివ్వమన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే ఊరుకునేదని కరాఖండిగా తేల్చి చెప్పారు. చట్టాన్ని పకడ్బందీగా చేయాలనీ తెలిపారు. ఏమైనా ముఖ్యమంత్రి ఆదేశాలకు విరుద్ధంగా ఇసుక పాలసీకి వ్యతిరేకంగా ఎవరైనా ప్రయత్నాలు చేస్తే స్థానిక శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ద్వారా ముఖ్యమంత్రి కి స్వయంగా కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులను కలిసిన గిడ్డి ఈశ్వరి

దుస్సాల్వ ఓక్కేతో సన్మానం జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని వినతి పత్రం

విశాలాంధ్ర-పాడేరు : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు (ప్రభుత్వ కార్యదర్శి కేడర్) జాటోతు హుస్సేన్ అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా పాడేరు విచ్చేసిన ఆయనకి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి గిరిజన భవన్లో మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాల్వా కప్పి పుష్పగుచ్చమందించిజీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులతో ఆమె మాట్లాడుతూ జీవో నెంబర్ 3 అనేది గిరిజనులకు ప్రాణ గుండెకాయ లాంటిదని ఇటువంటి జీవో నెంబర్ మూడు ని సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో నేడు ప్రతి దానికి గిరిజనులకు అందని ద్రాక్షగా ఉందని,జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అలాగే మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు భర్తీ అవుతుండగా అందులో గిరిజనులకు కనీసం 10% కూడా లేదని,జీవో నెంబర్ 3 పునరుద్ధరణ జరిగే విధంగా మీరు కృషి చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జీవో నెంబర్ మూడు పునరుద్ధరణ కు కృషి చేస్తామని గిరిజన ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తుందనే గొప్ప నమ్మకం ఉందని మీ ఎస్టీ కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియపరిచి గిరిజనులకు మంచి భవిష్యత్తుని అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దుప్పుడి వెంకటరమణ లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, కొంతలి వెంకటప్రసాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

- సమావేశానికి హాజరైన మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- ఉభయ జిల్లాల జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- జగనన్న కాలనీ పై ధ్వజమెత్తిన సభ్యులు
- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం కోటికి పెంట సర్పంచ్ వేడుకోలు
- ఆర్డబ్ల్యూఎస్ పనితీరుపై మంత్రి అసహనం
- పాచి పెంట పీహెచ్ సీ నీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చాలని మంత్రి సంధ్యారాణికి తీర్మానం అందించిన ఎంపీపీ
- విద్య వైద్యంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట... మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బద్నాన ప్రమీల అధ్యక్షతన ఎంపీడీవో పున్నవ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడిగావేడిగా జరిగింది. మండల సర్వసభ్య సమావేశానికి శ్రీశిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణితో పాటు ఉభయ జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరు కావడంతో ఈ సర్వసభ్య సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ముందుగా వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ రైతుల అవసరతలు మేరకు విత్తనాలు ఎరువులను పంపిణీ చేశామని ఆర్బికే సెంటర్ల ద్వారా రైతులకు నేరుగా అందించడం జరిగిందని తెలిపారు గిరిజన రైతులకు శత శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు బిసి రైతులకు 50 శాతం రాయితీపై విత్తనాలు అందించడం జరిగిందని వ్యవసాయ అధికారి తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు ను పంపిణీ చేయాలని ఆదేశించారు. మీకు నచ్చిన విత్తనాలు కాకుండా రైతులకు కావలసిన విత్తనాలను అందించాలని ఆదేశించారు. తరువాత గృహ నిర్మాణశాఖ వివరాలు తెలుపు తుండగా సర్పంచి సంతోషి ఎంపిటిసి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో అక్రమాలు జరిగాయంటూ అర్హులకు కాకుండా రాజకీయ నాయకులకే జగనన్న కాలనీలో ఇల్లు కేటాయించారు అంటూ ధ్వజమెత్తారు. జగనన్న కాలనీపై విచారణ జరిపితే అర్హులకు జగనన్న ఇల్లులు అందడం లేదని ఎంపీటీసీ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. అనంతరం విద్య వైద్య శాఖలపై చర్చి జరిపారు వైద్య శాఖలో సిహెచ్ డబ్ల్యూ నియామకంపై మండల సర్వసభ్య సమావేశం రసాభస అయింది. కోటికి పంట వంచాయతీలో సిహెచ్డబ్ల్యూ గాని ఆశ వర్కర్లు గాని నియమించ లేదని సర్పంచ్ ఎజ్జాడ అప్పలనాయుడు ధ్వజమెత్తారు అలాగే పంచాయతీ పరిధిలోగల గరేళ్ల వలస గ్రామంలో కలుషిత నీరు ద్వారా గ్రామ ప్రజలు రాగాల బారిన పడుతున్న ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పట్టించుకోవడంలేదని ఫోటోలతో సహా మంత్రి సర్పంచ్ ఏజ్జాడ అప్పలనాయుడు ఫిర్యాదు చేశారు దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం అధికారులకు ఉందని ఆ విషయం అధికారులు తెలుసుకొని మాట్లాడాలని ఎంఈఓ జోగారావును ఉద్దేశించి హెచ్చరించారు. విద్యా శాఖలో గిరిజన ప్రాంత పాఠశాలల్లో కమ్ముకున్న నీలి నీడలపై గిరిజన సర్పంచులు ఎంపీటీసీలు ధ్వజమెత్తారు .పలు పాఠశాలలు కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యాశాఖ పట్టించుకోవడంలేదని అన్నారు చాలా పాఠశాలలకు ఉపాధ్యాయుల కొరత వేధిస్తుందని ధ్వజమెత్తారు. దీనితో మంత్రి మాట్లాడుతూ తగు సమాచారంతో విద్యాశాఖ నివేదిక అందించాలని ఆదేశించారు. పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్గా మార్చి 30 పడకల ఆసుపత్రిగా తీర్చాలని తీర్మానం చేస్తూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీర్మాన పత్రం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి అందించారు. మారమూల గిరిజన గ్రామాలలో విద్య వైద్యానికి పెద్దపీట వేయాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి సంధ్యారాణి ఆయా శాఖల అధికారులకు హెచ్చరించారు .ఆర్డబ్ల్యూఎస్ పనితీరుపై ఎంపిటిసిలు సర్పంచులు ప్రశ్నలు వర్షం కురిపించారు. పాంచాలి సర్పంచ్ గోడెపు యుగంధర్ మాట్లాడుతూ రక్షిత మంచినీటి పథకం ద్వారా త్రాగునీరు అందరం లేదని అన్నారు. మారుమూల గ్రామాలకు త్రాగునీరు అందడం లేదంటే శాఖా పరమైన సమస్యలుంటే తన దృష్టికి తేవాలని అన్నారు. త్రాగునీటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి త్రాగునీరదించాలని అన్నారు. పారిశుధ్య వారోత్సవాలను ప్రజాప్రతినిధులు సహకారంతో ముమ్మరంగా చేయాలని శాఖ గ్రంథాలయం ఎదురుగా బ్రాందీ షాపు ఉండడం వల్ల తాటకులు ఇబ్బంది పడుతున్నారని ఎంపిటిసి దండి ఏడుకొండలరావు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బ్రాందీ షాప్ ఆవరణ అపరి శుభ్రంగా ఉందని వెంటనే నోటీసులు జారీ చేసి బ్రాందీ షాపు ఫైన్ వేయాలని ఎంపీడీవో కు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కొర్ర జన్నీ సింహాచలం మండల తాసిల్దార్ బాల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

లక్ష్మిపురంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం శుక్రవారంనాడు నిర్వహించారు. సీజనల్గా వచ్చే వ్యాదులపైన, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.ముఖ్యంగా జలుబు, దగ్గు, ఆయాసం, వాతనొప్పులు, మూలవ్యాధి, చర్మరోగాలకి సంబంధించి మందులు పంపిణీ చేశారు. ఈకార్య క్రమంలో ఆయుష్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాగుల వద్ద పోలీస్ పికెటింగ్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి మండల పరిధిలో వాగులు పొంగి పొర్లుతున్నందున రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు అధ్యర్యంలో ఎర్రంపాడు, నెల్లిమెట్ల,లబ్బర్తి వాగులు వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు. ప్రజలు ఎవరు పొంగి ప్రవహిస్తున్న వాగులు మీద కాలినడకన, వాహనాలపై వెళ్లకూడదని, ప్రజలందరూ అప్రమత్తమై సురక్షతమైన ప్రాంతాల్లో ఉండాలని తెలియజేశారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలలో ఉండాలని, మండల పరిధిలో ఎక్కడైనా రహదారులపై అడ్డంగా చెట్లు పడిన, వాగులు ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తున్న పోలీస్ వారికి తెలియజేయలని తెలిపారు.

నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సీఐ రవికుమార్

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం మన్యం జిల్లా నూతన ఎస్పీగా శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టిన మాధవ్ రెడ్డిని పార్వతీపురం గ్రామీణసిఐ రవికుమార్ పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు సర్కిల్ పరిధిలోని సీతానగరం, బలిజిపేట, కొమరాడ, పార్వతీపురం రూరల్ ఎస్ఐలు రాజేష్, పాపారావు, నీలకంఠం,దినకర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అంతుబట్టని వ్యాధితో మూగజీవాలు మృతి... కథనానికి స్పందన

- పశువుల ఆరోగ్యంపై గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి
- లంబసింగి పశు వైద్యాధికారిని చాలిని

విశాలాంధ్ర-చింతపల్లి: గిరిజనులు పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని లంబసింగి పశు వైద్యాధికారిని సిహెచ్.చాలిని అన్నారు. గురువారం విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన అంతు బట్టని వ్యాధితో మూగజీవాల మృతి కథనానికి విశేష స్పందన వచ్చింది. ఆ కథనానికి స్పందించిన పశు వైద్యాధికారిని చల్లంగి చాలిని శుక్రవారం మండలంలోని పెద బరడ గ్రామపంచాయతీ కేంద్రంలో పశువుల్లో కలిగే వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో కలిగిన మార్పుల కారణంగా పశువుల్లో పలు రోగాలు వ్యాప్తి చెందాయన్నారు. పశువుల్లో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యశాలకు సమాచారం ఇస్తే గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. గిరిజనులు పశువులలో కలిగే వ్యాధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత వ్యవసాయ పనుల సమయంలో పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పంట పొలాలలో పిచికారి చేసే క్రిమిసంహారక మందుల వల్ల పశువులకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన పొలాల్లో గడ్డిని పశువులు ఆహారంగా తీసుకోవడం వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని గిరిజన రైతులు గుర్తించి మందులు పిచికారి చేసిన పొలాల వైపు పశువులను మేతకు తీసుకు వెళ్ళరాదన్నారు. ఇలా జరగడం వల్లనే బుధవారం పలు పశువులు రైతులకు అంతు బట్టని రుగ్మతతో మృత్యువాత పడ్డాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పశువులకు వ్యాధులు కలిగిన వెంటనే పశు వైద్యులకు సమాచారం అందించి సమీపంలోని పశు వైద్యశాలలో వాటికి వైద్యం చేయించాలని ఆమె సూచించారు.

జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

-రాష్ట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మన్యం జిల్లాను జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు, సమన్వయం, ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి విస్తృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు గొండుసీతారాం లు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సారధ్యంలో బాలలు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురించి జిల్లాలో బాలలతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలతో బాలల హక్కుల కమిషన్ జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు సారధ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మెడికల్ షాప్స్, మద్యం దుఃఖాణాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వివిధ పునరావాస కేంద్రాలు, వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.అలాగే విద్యా శాఖ, పోలీసులు, సెబ్ అధికారులు వీటి నిర్మూలనపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైల్వే శాఖాధికారులు గవర్నమెంట్ రైల్వే పోలీసు అధికారుల సమన్వయంతో పిల్లలతో మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తుల ములాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే ఔషద నియంత్రణాధికారులు మత్తును కలిగించే వివిధ ఔషదాలను పిల్లలకు అమ్మ కుండా కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లలకు చక్కని ఫలితాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్టు అప్పారావు, సీతారాంలు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ.శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎన్.రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ.సత్యన్నారాయణ, పాలకొండ డిఎస్పిజి వి కృష్ణా రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, డిఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పరిషత్ రాజ్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం.రుక్మాంగదయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి కె.రామ కృష్ణారావు, సెబ్.ఎక్సైజ్, జిల్లాపరిషత్, విద్యాశాఖ, ఆరోగ్య, మునిసిపల్, సమాచార పౌర సంబంధాల, రైల్వే, ఆర్టీసీ, సాంఘిక సంక్షేమ శాఖ, అటవీ శాఖ, నీడ్, ఐ.ఆర్ పి.డబ్లూ తదితర స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ఇంటింటి సర్వే

ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : లెప్రసీ (కుష్టి వ్యాధి) నిర్మూలనే లక్ష్యంగా ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని కే సౌమ్య అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. మానవుల చర్మంపై మెరిసే జిడ్డు గల చర్మం, చెవులు, వీపు, ఎదలపై నొప్పిలేని బొడిపెలు, చర్మం పై స్పర్శ లేకపోవడం వంటి లక్షణాలు గుర్తించేందుకు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. మానవులలో కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కుదిబ్బడ, ముక్కు నుండి రక్తం కారడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండటం, అరచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్ళలో బొబ్బలు రావడం, చేతులు, కాళ్ల వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు కలిగి ఉంటే ఇంటింటికి సర్వే నిర్వహించడానికి వస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు రోగులు పూర్తి సమాచారం ఇవ్వాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ లక్షణాలు నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కోపూరు విజయలక్ష్మి, ఆశా కార్యకర్త తూబరి నూకరత్నం, అంగన్వాడీ కార్యకర్త పుట్టపల్లి నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

సోమవారం సాలూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-సాలూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)ను సోమ వారం సాలూరులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలు సమర్పించవచ్చని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ సాలూరులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)కు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఎర్ర సామంత వలస గ్రామంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన యువకులకు ప్రోత్సాహం కల్పించాలని క్రీడా కార్ రంగంలో అండగా ఉండాలని కమ్యూనిటీ పోలీస్ భాగంగా వాలీబాల్ నెట్లు వాలీబాల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి కమ్యూనిటీ పోలీస్ భాగంగా అనేక గిరిజన గ్రామాల్లో ఎర్ర సామంత వలస మూల వలస గుంట భద్ర ఆల గురువు గ్రామాల్లో మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి సమక్షంలో యువతకి క్రీడాకార రంగంలో ప్రోత్సాహాన్ని నింపి వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.

కోట దుర్గా ఆలయంలో ఘనంగా శాకాంబరీ ఉత్సవాలు..

విశాలాంధ్ర-కురుపాం : స్థానిక కోట దుర్గా అమ్మవారి ఆలయంలో ఘనంగా శాకాంబరీ ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా కురుపాం దుర్గా దేవి భక్తులు వివిధ రకాల కూరగాయలు తో శాకాంబరీ అలంకరణ చేపట్టగా దుర్గా దేవి శాకాంబరీ రూపం లో అమ్మవారు దర్శనం ఇచ్చారు... ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారి శ్రీనివాస నాయకో.. పరిశర గ్రామాల్లో ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు.

బాధిత కుటుంబానికి 5000 వితరణ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డీ గూడెం గ్రామం కు చెందిన కోట్ల శ్రీనివాస్ తీవ్ర అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించటం జరిగింది. ఆయనే కుటుంబానికి జీవన ఆధారం. ఈ విషయంపై స్పందించిన ఆయుర్వేద వైద్యులు జామల్ ఖాన్ మానవతా దృక్పథంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా 5000 రూపాయల నగదు ను సహాయం గా శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్టి సర్పరాజు , మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు , బొర్రా నరసింహ రావు , సిద్దు, శేఖర్, శంకర్, ఆది, కె.వి, అంజి, పి. శంకర్, హరి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన మధ్య ఎలాంటి విభేదాలు లేవు

కంది చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజక వర్గంలో టీడీపీ, జనసేన మధ్య ఎలాంటి విభేదాలు లేవని టీడీపీ నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయ కులు కంది చంద్రశేఖర్ రావు స్పష్టంచేశారు. శుక్రవారం విలేఖర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.ఎమ్మెల్యే లోకం నాగమాధవి, టీడీపీ నాయకుల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ నాయకులు, సాక్షి దినపత్రిక ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రెండు పార్టీల నేతలు కలిసే క్షేత్రస్థాయిలో పథకాల అమలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

చెల్లాపురం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పన్న హఠాన్మరణం!

విశాలాంధ్ర - మెరకముడిదాం: ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఆరిపాక అప్పన్న(45) శుక్రవారం మధ్యాహ్నం అకాల మృతి చెందాడు. ఆయన గత పదేళ్లుగా చెల్లాపురం ఉపాధి హామీ పథకం లో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. ఈయనకు ఒక కుమార్తె, భార్య ఉన్నారు. విషయం తెలిసి మెరకముడిదాం ఉపాధి హామీ పథకం ఈ.సి నరేంద్రకుమార్, మండల ఫీల్డ్ అసిస్టెంట్ లు అప్పన్న మృత దేహానికి నివాళులు అర్పించి, మృత్తుడు భార్య బంగారు లక్ష్మి ని ఓదార్చారు. ఫీల్డ్ అసిస్టెంట్ మృత్తి చెందిన విషయం పై అధికారులకు సమాచారం అందజేస్తానని ఈ.సి నరేంద్ర కుమార్ తెలిపారు.

వీధి రోడ్లేమో ఇలా... మరి ప్రయాణం ఎలా?

- చిత్తడి చిత్తడిగా ఉంటే వ్యాధులు ప్రభలవా.
- గత పాలకులు అధికారులకు విన్నవించి అలసిపోయిన గ్రామస్తులు..

విశాలాంధ్ర-చింతపల్లి: మండలంలోని కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామంలో గత ప్రభుత్వం సిమెంటు రహదారులు నిర్మించక పోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వీధిల లోని రహదారులు బురదమయంగా మారడంతో పాటు చెత్తాచెదారాలు, వ్యర్థ పదార్థాలతో దుర్గంధ భరితంగా తయారయ్యాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిమెంటు రహదారులు నిర్మించకపోవడం వల్ల వీధులలోని రహదారులన్నీ చిత్తడిగా మరి పంట పొలాన్ని తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలకే గాక కాలినడకన కూడా అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వానికి గ్రామస్తులు సిమెంటు రహదారులు నిర్మించాలని అనేకమార్లు విన్నవించినప్పటికీ, ఆ ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు గానీ పట్టించుకున్న పాపానపోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తపరిచారు. గత ప్రభుత్వానికి, అప్పటి అధికారులకు విన్నవించి అలసిపోయామని గ్రామస్తులు అంటున్నారు. ప్రస్తుతం గ్రామంలోని వీధులలో రహదారులు ఇలా ఉండడం వల్ల గ్రామస్తులకు తీవ్రమైన జ్వరాలతో ఇబ్బందులు తలెత్తుతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వీధి రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నియోజకవర్గంలో 80 శాతం గ్రామాలకు సురక్షిత తాగునీరు గతంలోనే అందించాం

- వాటర్ స్కీంలను ఉన్నచోట కాకుండా లేనిచోట ఏర్పాటు చేయండి
- మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు: నియోజకవర్గం లో సురక్షిత త్రాగునీరు అందించడానికి మూడుకోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమని మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు.శుక్రవారం తన నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.3 కోట్లతో 31 చోట్ల రక్షిత మంచినీటి కోసం కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పత్రికలలో చదివానన్నారు. ఇప్పటికే అందులో చాలా గ్రామాలకు సురక్షిత త్రాగునీటి సౌకర్యాన్ని గత ప్రభుత్వం హయాంలో కల్పించామన్నారు. రక్షిత మంచినీటి పథకం, గ్రావిటీ స్కీం (గురుత్వాకర్షణ పథకం), జలజీవన్ మిషన్ అంతేకాకుండా బోరుబావిల నిర్మాణం చేపట్టి మంచి నీటిని అందించామన్నారు. మరల ఇప్పుడు అందులో కొన్ని గ్రామాలకు వాటర్ స్కీం లు మంజూరు చేయడం కన్నా పూర్తిగా నీటి సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వడం శ్రేయస్కరమన్నారు.గతంలో ఉన్న రక్షిత మంచినీటి పథకాలు ప్రస్తుతం పనిచేయకపోతే వాటికి మరమ్మత్తులు చేపించి వినియోగించాలన్నారు.ఇప్పటికే సురక్షిత నీరు అందుతున్న ప్రాంతాలకే మరల నీటి పథకం అమలు చేయడం వలన పూర్తిగా త్రాగునీటి సౌలభ్యం లేని గ్రామాలకు నష్టం చేకూరు తుందన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధిక నిధులు సాలూరు నియోజక వర్గానికే ఖర్చు చేశామన్నారు. సిపిడబ్ల్యూ పథకం లో మెంటాడ మండలానికి 14, పాచిపెంట మండలానికి 33,మక్కువ మండలానికి 6 కోట్ల రూపాయలను సాలూరు పట్టణంలో పైలెట్ వాటర్ స్కీం,గిరిశిఖర గ్రామాలకు గ్రావిటీ స్కీం ద్వారా సురక్షిత త్రాగునీరు ని నియోజకవర్గంలో దాదాపు 80% గ్రామాలకు అందించామన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ పరిధిలోగల ముత్యాలు బాలికల ఆశ్రమ పాఠశాల డిప్యూటీ ఈవో నారాయుడు సందర్శించడమైనది. ఉపాధ్యాయులకు ఈ క్రింది విషయాలు సూచించడయినది. విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి సారించాలని, మంచిగా మెనూ అమలు చేయాలని, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారము సిలబస్ కంప్లీట్ చేయడం, వెనుకబడిన పిల్లలకి ప్రత్యేక తరగతులు నిర్వహించుకోవడం, టీచింగ్ నోట్స్ రాసుకుని తరగతి గదులకు వెళ్లడం, విద్యార్థుల నోటుబుక్స్‌ను వర్క్ బుక్స్‌ను ఎప్పుడు కప్పుడు కరెక్షన్స్ చేయడం టెక్స్టబుక్స్ అందరు విద్యార్థులకు అందే విధంగా చూసుకోవడం. మండల ఎడ్యుకేషన్ అధికారతో సంప్రదించి విద్యార్థుల అందరికీ స్టూడెంట్ కిట్స్ అందే విధంగా చర్యలు తీసుకోవడం గూర్చి ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎంగా చిరంజీవి పాల్గొన్నారు.

వ్యాధుల ప్రబలకుండ జాగ్రత్తలు వహించండి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పరిధిలో గల కిండంగి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయినందువలన గ్రామంలో సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ మోహన్రావు, సచివాలయ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి సీతంపేట మండలం స్పెషల్ ఆఫీసర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం మరియు ఎంపీడీవో గీతాంజలి హాజరవ్వడం జరిగింది. పారిశుద్య పక్షోత్సవాలలో భాగంగా తరచూ గ్రామాల్లో ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి రవీంద్ర సింగయ్య మహిళా పోలీస్ అరుణ, ఏఎన్ఎం నీలమ్మ, ఆశా మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్షం నీరు వృధా కాకుండా సాగునీటి కాలువల్లో పూడికలు తీయించండి

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ పరిధిలోని పెద్దగడ్డ, రొంపిల్లి చెక్ డాం, కుడి, ఎడమ కాలువలు వెంగళరావు సాగర్, మద్దువలస కాలువలు పూడికలు తీయించి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని గత గ్రీవెన్స్ లో రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ అధికారులు 4 కోట్ల 30 లక్షలకు ఎస్టిమేట్లు వేసినట్లు తెలుస్తోంది. ఈ డబ్బులు సాంక్షన్ అయ్యి వచ్చేసరికి కాలయాపన జరుగుతుంది. ఈలోగా వర్షపు నీరు వృధాగా పోకుండా కాలువల్లో పూడికలు తీయించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు, సిపిఎం పార్టీ నాయకులు పి. శంకర్రావు అన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి ఈ నీరు వృధాగా పోకుండా కాలువల్లో పూడికలు వెంటనే తీయించి చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు వర్షాలు ఆగిపోయాక పూడికలు తీసిన ప్రయోజనం ఉండదని అన్నారు.

జీపిఎస్ గెజిట్ ను నిలుపుదలచేయడం హర్షణీయం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో జీపిఎస్ గెజిట్ ను ప్రభుత్వం నిలుపు దలచేయడం చాలా హర్షణీయం, దీనిని ఏ పి సి పి ఎస్ ఈ ఏ తెర్లాం మండల శాఖ తరపున స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము అని, అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి మెరుగైన పాత పెన్షన్ విధానాన్ని ప్రకటిస్తారని డిమాండ్ చేస్తున్నాం అని శుక్రవారం తెర్లాం ఏపి సిపిఎస్ ఈఏ ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.

నేటివ్ ఇకో ఆర్గానిక్ రూట్స్ ద్వారా తక్కువ ధరకు పవర్ వీడర్‌లో పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం : తక్కువ ధరకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేటివ్ ఇకో ఆర్గానిక్ రూట్స్ సిఈవో వినోద్ కుమార్ సూచించారు. శుక్రవారం పవర్ వీడర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పవర్ వీడర్, స్ప్రేయర్లు, టార్పలిన్స్ మరియు రైతు కి కావాల్సిన అన్ని ఆధునిక వ్యవసాయ పరికరములను తక్కువ ధరకే ,సబ్సిడీ ధరలకు అందజేస్తామని తెలిపారు. మేధరిగండ గ్రామానికి చెందిన మండంగి రాజన్న రైతుకు పవర్ వీడర్ సబ్సిడీ ధరలకు అందజేశారు .అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలి అని కోరారు.ఎక్కువ మంది రైతులు నేటివ్ ఇకో ఆర్గానిక్ రూట్స్ ఉద్యాస వ్యవసాయ మాక్స్ ఎఫ్‌పిఐ సభ్యులుగా ఉండాలి అని సూచించారు.

ఎంవివి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం

ఘనంగా సత్యనారాయణ 17వ వర్ధంతి

సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన తెదేపా నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : తెదేపా నాయకుడు, చింతపల్లి మాజీ శాసనసభ్యులు దివంగత మొట్టడం వీర వెంకట సత్యనారాయణ 17వ వర్ధంతిని చింతపల్లిలో తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివంగత ఎన్ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎం వివి సేవలను కొనియాడారు. రెండు పర్యాయాలు చింతపల్లి శాసనసభ్యులుగా ఆయన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు వైద్యాధికారి సాయి కృష్ణతో కలిసి రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, ఏనుగుల సత్యనారాయణ, పొత్తూరు రామ్మూర్తి, వెన్నలింగేశ్వరరావు, హరిబాబు, ఈశ్వరరావు, వెంకటరమణ, శ్యాంసుందర్, రామారావు, సన్యాసి రాజు, అప్పారావు, అధిక సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు, సత్యనారాయణ అభిమానులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఏఎస్‌డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో సి డి ఆర్ ఆర్థికాసాహకరంతో రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని డైరెక్టర్ గాంధీబాబు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ఏ ఎస్ డి ఎస్ కార్యాలయంలో రేకపల్లి క్లస్టర్‌కు సంబంధించి రైతు సేవా కేంద్రాన్ని మనోహర్ ప్రసాద్ రిటైర్డ్ ఐఏఎస్ ద్వారా ఎఫ్‌పిఓ సభ్యులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ యంత్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల పనిని సులభతరం చేయడానికి ఎక్కువ మంది రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపడానికి అటువంటి రైతులు దిగుబడి పెంచడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్నవరం క్లస్టర్ రైతులు ఎఫ్.పి.ఓ సభ్యులు సంస్థ సిబ్బంది పాల్గొనడం జరిగింది

జనసేన పార్టీ సభ్యత్వాన్ని ప్రారంభించిన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి విసినిగిరి

విశాలాంధ్ర-చీపురుపల్లి: శుక్రవారం చీపురుపల్లిలో గల జనసేన పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాసరావు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి జనసేన పార్టీ నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని దీనికి సంబంధించి జనసేన వీర మహిళలు వాలంటీర్లకు లింకులు పంపించడం జరిగింది అని అన్నారు. ఆ లింకులను ఓపెన్ చేసి ప్రతి ఒక్కరు లాగిన్ అవ్వాల్సిందిగా విసినిగిరి కోరారు. ప్రతి ఒక్క వాలంటీర్ అధిక సంఖ్యలో ప్రతి గ్రామంలో ప్రతి వార్డు నుంచి క్రియాశీలక సభ్యత్వం నమోదుచేయాలన్నారు. అత్యధిక సంఖ్యలో చీపురుపల్లి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి పార్టీ అధినాయకత్వం ముందు ఉంచాలని ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గంలో గల జనసేన వీర మహిళలు కార్యకర్తలు నాయకులు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు ఆదేశాల మేరకు నడుచుకో వాల న్నారు. నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని ఒక వేదికగా తీసుకొని భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయవలసిందిగా విసినిగిరి శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగములో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి వారివారి ప్రాంతాల్లో పండిస్తున్న పంటలపై తగు అవగాహన లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున సదరు సిబ్బంది వారిపై పనిచేస్తున్న, పై క్యాడర్ల వారికి కూడా తగు టెక్నికల్ విషయ పరిజ్ఞానం లేక రైతులకు పంట దిగుబడులపై తగు భరోసా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. అందువలన ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేయుటకు ముందుకు రావడం లేదు. వేరువేరు హోదాల్లో ఉన్న సిబ్బంది కూడా ప్రకృతి వ్యవసాయము తగు మెలకువలు తెలియక క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి తగు శిక్షణ ఇవ్వలేకపోవడం వల్ల సదరు క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు తగు విధంగా మోటివేషన్ చేయలేకపోవడం వలన తూతూ మంత్రంగా ప్రకృతి వ్యవ సాయం కొనసాగుతుంది. అందువలన ఎట్టి పరిస్థితుల్లోనైనా కింద స్థాయి సిబ్బందికి తగు శిక్షణ (తీరి ప్రాక్టికల్ ట్రైనింగ్) ను సరైన అనుభవిజ్ఞులైన శిక్షకులు (ట్రైనీస్) తో శిక్షణ ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రకృతి వ్యవసాయం చేయుటకు మరియు బోధించుటకు అనుభవం ప్రధానం ఇలాంటి విషయాలకు విద్య అర్హత కొంతమేరకు సరిపోతుంది (కొన్ని సందర్భాల్లో రైతే శాస్త్రవేత్త అంటారు). దీనితో పాటుగా రైతులకు దిగబడి తగ్గిపోతే రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయము మరుగున పడుతుంది. మీరు ఇప్పటివరకు క్షేత్ర సిబ్బందితో చేయించుచున్న విధానాలను చేయిస్తూ వాటితో పాటు మా ప్రాంతంలో ప్రధాన పంటలుగా వరి, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి మరియు జీడి మామిడి పంటలు ఉన్నాయి. ప్రతి ఒక్క ఐసిఆర్‌పి కనీసము ఒక్కొక్క పంటను ఒక రైతుతో ఖచ్చితముగా పంట ప్రారంభం నుండి పంట పూర్తి అయ్యేవరకు 100% ప్రకృతి వ్యవసాయ పద్ధతులు (ఇటువంటి విషపూరితమైన రసాయన ఎరువులు, పురుగు మందులు కలుపు నివారణీలను వాడకుండా) చేయించినట్లయితే అవి ఋజువైన వాటి ఆధారంగా ఇతర రైతులు ముందుకు వచ్చి ప్రకృతి వ్యవసాయం చేయుటకు అవకాశం ఉన్నది. కాబట్టి ఈ విధంగా అందరూ ఐసిఆర్‌పి లతో చేయించుటకు తగు ప్రణాళికలు చేసిన, ఇంప్లిమెంట్ చేయించి ఖచ్చితమైన ప్రగతి సాధించిన యెడల ప్రకృతి వ్యవసాయము ను రైతులందరూ చేయుటకు ముందుకు వస్తారని రైతులు అభిప్రాయం. కావున ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుంటారని రైతులు ముక్తకంఠంగా కోరుకుంటున్నారు.